క్లుప్తంగా

ఆదాయ వనరులు పెంచుకోండి



సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీఓ విజయకుమార్

మడకశిరరూరల్: గ్రామ పంచాయతీలు ఆదాయ వనరులను పెంచుకోవాలని జిల్లా పంచాయితీ అధికారి(డీపీఓ) విజయకుమార్ ఉద్యోగులకు సూచించారు. శనివారం ఆయన గోవిందాపురంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం, సచివాలయ సేవలు, సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయ వనరులను పెంపొందించుకొని గ్రామాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలన్నారు. తడి, పొడి చెత్తను వేర్వురుగా తీసుకొచ్చి సందప తయారీ కేంద్రంలో వేసి సేంద్రియ ఎరువు తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ శైలజ, ఉద్యోగులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో రూ.2.30 కోట్లతో అభివృద్ధి పనులు

మడకశిర: మడకశిర మున్సిపాలిటీ పరిధిలో రూ. 2.30 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టినట్లు కమిషనర్ ప్రభాకర్‌రావు తెలిపారు.ఆయన శనివారం విలేకర్లతో మట్లాడుతూ రూ.1.70 కోట్ల స్టేట్ ఫైనాన్స్ నిధులతో బేగార్లపల్లి, ఆదిరెడ్డిపాళ్యం, ఆరేపేట, కొత్త, పాత ఎస్సీ కాలనీలు, శివాపురం, మల్లినాయకనపల్లి, చీపులేటి, వడ్రపాళ్యంలో సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా రూ.60 లక్షల గడపగడపకూ మన ప్రభుత్వం నిధులతో ఆరేపేట, మారుతినగర్, చాకలికుంటలో తాగునీరు, డ్రైనేజీ పనులతో పాటు సీసీ రోడ్ల పనులను చేస్తున్నట్లు వివరించారు.

పోలీసులు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న డీఎస్పీ కంజాక్షన్

లేపాక్షి: మహిళా గ్రామ పోలీసులు, పోలీస్ సిబ్బంది గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ కంజాక్షన్ ఆదేశించారు. మండల పోలీస్ స్టేషన్‌లో డీఐజీ ఆదేశాల మేరకు హిందూపురం డియస్పీ కంజాక్షన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం కాఫీ విత్ మేన్ కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలను ప్రేరేపించే వ్యక్తులు లేదా శక్తులపై నిఘా ఉంచాలన్నారు. గ్రామాల్లోకి కొత్తవ్యక్తులు ప్రవేశిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సామాన్యులకు ఎలాంటి కలగకుండా శాంతిభద్రతలను కాపాడాలన్నారు. ఎస్ఐ మునీర్‌అహమ్మద్, పోలీసులు, మహిళ గ్రామ పోలీసులు పాల్గొన్నారు.

బాధితులకు ఆపన్న హస్తం



బాధితులకు వంట సామాగ్రి అందిస్తున్న దృశ్యం

పావగడ: కణివేనహళ్లిలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన బాధితులు నేత్రావతి, మారుతి దంపతులకు శనివారం స్థానిక హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు మానం శశి కిరణ్ ఆపన్న హస్తం అందించాడు. ఈ సందర్భంగా ఆయన ఇంటికి కావలసిన వంట సామాగ్రి, నిత్యావసరాలను అందజేశాడు. ఇంటి నిర్మాణానికి తన వంతు సాయం అందజేస్తానన్నాడు.

వలంటీర్ల సేవలు వెలకట్టలేనివి

- ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ



ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణతో పురస్కారాలు అందుకున్న వలంటీర్లు

సోమందేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వలంటీర్లు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మంటపంలో మండలంలోని సేవ మిత్ర 210 మంది, సేవరత్న ఐదుగురికి ప్రభుత్వ నగదు పురస్కారాలు, మెడల్స్ అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీకే దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ దేశానికి ఆదర్శమని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తున్న వలంటీర్లకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మరింత కష్టపడి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ అశోక్,ఈఓఆర్డీ నాగరాజరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ వెంకటరత్నం, సర్పంచ్‌లు గంగాదేవి, జిలాన్ ఖాన్, రామాంజి, సోము, కిష్టప్ప, వైస్ సర్పంచ్ వేణు, కోఆప్షన్ సభ్యుడు రఫీక్, మండల సచివాలయ కన్వీనర్ ఇమామ్‌వలి తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న ఆగ్రో చైర్మన్ నవీన్‌నిశ్చల్

హిందూపురం: రానున్న 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషిచేయాలని ఏపీ ఆగ్రో చైర్మన్ నవీన్‌నిశ్చల్ పిలుపునిచ్చారు. శనివారం టీచర్స్ కాలనీలోని ఆగ్రో చైర్మన్ కార్యాలయంలో హిందూపురం పట్టణ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేనంతగా సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజా సంక్షేమాంధ్రప్రదేశ్‌గా చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. సంక్షేమపథకాలతో ప్రతిఇంటా ఆనందం నింపిన జగనన్నను మళ్లీ గెలిపించుకుని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. జగనన్న సీఎంగా ఉంటేనే సంక్షేమ పథకాలు ఉంటాయని ప్రజలకు వివరంగా చెప్పాలన్నారు. 2024లో హిందూపురంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగుర వేయడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వివరించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రికార్డులు పక్కాగా నిర్వహించాలి



తమ్మడేపల్లి సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీడీఓ మునిస్వామి

అమరాపురం: రికార్డులను పక్కగా నిర్వహించాలని ఎంపీడీఓ మునిస్వామి సచివాలయ సిబ్బందికి సూచించారు. శనివారం సాయంకాలం తమ్మడేపల్లి, వలస, వి.అగ్రహారం గ్రామ సచివాలయాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, హాజరు పట్టికను పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న సేవల రికార్డు నిత్యం నమోదు చేయాలని సూచించారు. సేవల ద్వారా వచ్చిన మొత్తాన్ని బ్యాంకు ఖాతాల్లో రోజూ జమ చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయానికి సరిగా హాజరు కావడంతో పాటు యూనిఫాం తప్పక ధరించాలని సూచించారు. విత్తన వేరుశనగ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలన్నారు. ఎంతమంది రైతులు ఇప్పటి వరకూ నమోదు చేసుకున్నారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు నాగభూషణం

హిందూపురం టౌన్: మండలంలోని ప్రతి గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎంపీపీ రత్నమ్మ అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పలు సమస్యలను వివిధ శాఖల అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా రోడ్ల మరమ్మతులు, నూతన నిర్మాణాలు, విద్యుత్ సమస్యను ప్రస్తావించారు. అధికారులు మండలంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో పంచాయతీల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ రత్నమ్మ, ఎంపీడీఓ నరేంద్ర మాట్లాడుతూ గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి, రహదారులు, డ్రైనేజీల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వ్యవసాయం, పశు సంవర్థక, హార్టికల్చర్, సిరికల్చర్, ఉపాధి హామీ పథకం తదితర శాఖల్లో ప్రభుత్వం అనేక పథకాలు, రాయితీలు అందిస్తోందని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగభూషణం, వైస్ ఎంపీపీ రఘునాథ్‌రెడ్డి, ఇరిగేషన్ డీఈ యోగానంద్, ఏఓ కుళ్లాయప్ప, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

రవూఫ్‌ను అభినందించిన ఎమ్మెల్యే



నాయకులను అభినందిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

పెనుకొండ: సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రవూఫ్, సంఘం నాయకులను ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ అభినందించారు. నూతనంగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌లో నియమితులైన నాయకులు ఎమ్మెల్యేను ఆయన స్వగృహంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ప్రతి ఒక్కరినీ అభినందించి, పేదల సమస్యలపై కృతనిశ్చయంతో పనిచేసి, ప్రజల మన్ననలు పొందాలని కోరారు. తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు షమీవుల్లా, సిరాజుద్దీన్, శేషయ్య, మోహన్‌నాయక్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం

మడకశిర: ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తూనే ఉంటామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రామాంజినప్ప, రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి తెలిపారు. శనివారం వారు మడకశిర నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశంలోనే ఏబీసీడీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మడకశిర నియోజకవర్గంలో గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో స్థానిక నాయకులు మాలింగప్ప, రామాంజి, గోవిందప్ప,యోగానంద్, రమేష్,హనుమంతప్ప తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో హెచ్‌ఎం మృతి



సిద్దమ్మ(ఫైల్)

మడకశిరరూరల్: బుళ్లసముద్రం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సిద్దమ్మ(60) అనారోగ్యంతో శనివారం ఎగువ గొల్లహట్టిలోని తన ఇంటిలో మృతి చెందింది. హెచ్‌ఎం మృతి పట్ల మాజీ మంత్రి రఘువీరారెడ్డి, ఉపాధ్యాయులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

సోమందేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో పేదలకు ఇచ్చే స్థలాలను మాజీ సీఎం చంద్రబాబు నాయుడు సమాధులతో పోల్చడం తగదని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద చంద్రబాబు దిష్టిబొమ్మను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు దహనం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నిత్యం పేదలను అవమానించేలా మాట్లాడడం సమంజసం కాదని అన్నారు. జగనన్న కాలనీల పేరిట ఊర్లకు ఊర్లు నిర్మించి పేదలకు ఇస్తుంటే ఓర్వలేని చంద్రబాబు.. దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాగే వ్యవహరిస్తే రాబోవు రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ వెంకటరత్నం,వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ కన్వీనర్ ఇమామ్ వలి, కోఆప్షన్ సభ్యుడు రఫీక్, సింగిల్ విండో చైర్మన్ కొల్లప్ప, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, కంబాలప్ప, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

24న వలంటీర్లకు పురస్కారాలు

రొళ్ల: స్థానిక లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో ఈనెల 24న వలంటీర్లకు సేవా పురస్కారాలు అందించనున్నట్లు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామారావు శనివారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరవుతున్నారన్నారు. మండల వ్యాప్తంగా 11 సచివాలయాల పరిధిలో పని చేస్తున్న వార్డు వలంటీర్లు పాల్గొనాలని కోరారు.

పేదలు, దళితుల వ్యతిరేకి చంద్రబాబు

- ఎమ్మెల్యే తిప్పేస్వామి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: టీడీపీ అధినేత చంద్రబాబు పేదలు, దళితుల వ్యతిరేకి అని ఎమ్మెల్యే తిప్పేస్వామి విమర్శించారు. ఆయన శనివారం తన స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా చంద్రబాబు అడ్డుకోవడం దారుణమన్నారు. చంద్రబాబు పేదలను కించపరిచేలా మాట్లాడడం అన్యాయమని తెలిపారు. పేదల పట్ల చంద్రబాబుకున్న గౌరవం ఇదేనా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమరావతిలో దళితులు, ఇతర వర్గాల పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటే చంద్రబాబు అండ్‌కో అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేయడం సహించరాని విషయమన్నారు. చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో పేదలు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పేదల పట్ల చంద్రబాబు అహంకారపూరితమైన మాటలను ఖండిస్తున్నట్లు తెలిపారు. పేదలకు చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మడకశిర టీడీపీ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామికి జగనన్నను విమర్శించే స్థాయి లేదన్నారు. అడ్డదారుల్లో పదవులు పొందిన గుండుమల దళితుల వ్యతిరేకి అని విమర్శించారు. మడకశిరలో రోడ్డు విస్తరణ పనుల్లో పేదల ఇళ్లను ధ్వంసం చేసి అన్యాయం చేసిన వ్యక్తి అని ధ్వజమెత్తారు. మడకశిరలో వైఎస్సార్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను గుండుమల తిప్పేస్వామి తన ఖాతాల్లోకి వేసుకోవడం సిగ్గుచేటన్నారు. గుప్త నిధుల తవ్వకాల్లో ఆరితేరిన గుండుమల ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌ను విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. సమావేశంలో డైరెక్టర్ నాగరాజగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రామిరెడ్డి, మాజీ ఎంపీపీ బజ్జప్ప, కౌన్సిలర్లు జయరాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటరత్నమ్మ

లేపాక్షి: మండల వ్యాప్తంగా వున్న జగనన్న లే అవుట్లలో పట్టాలు పొందినవారు ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ ఆదినారాయణ సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వెంకటరత్నమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో మంచి ఉద్దేశ్యంతో నిరుపేదలకు స్థలాలిచ్చి, ఇళ్లు కూడా నిర్మించి, ఆ కాలనీల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారన్నారు. మండల వ్యాప్తంగా 1359 ఇళ్లు మంజూరయితే, ఇప్పటి వరకు 428 ఇళ్లు మాత్రమే పూర్తి చేసుకున్నారన్నారు. ఇంతవరకు ఇల్లు నిర్మించు కోలేని వారి పట్టాలు రద్దు చేసి అర్హులు ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ఏఓ శ్రీలత మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మండలానికి 1999 క్వింటాళ్ల విత్తన వేరుశనగ అవసరమని ప్రతిపాదనలు పంపామని, ఇప్పటి వరకు 600.12 క్వింటాళ్ల వేరుశనగ వచ్చిందన్నారు. ఎంఈఓ నాగరాజు మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల్లో 60 శాతం పైగా ఫలితాలు వచ్చాయని, నాడు-నేడు కింద పనులు పూర్తి చేశామని, పాఠశాలలు పునఃప్రారంభంలోపు జగనన్న విద్యాకానుక కిట్లు విద్యార్థులకు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటచిరంజీవి, పశువైద్యాధికారి కిషోర్, ట్రాన్స్‌కో ఏఈ వెంకటేశులు, ఏపీఎం జయచంద్ర , ఎంపీడిఓ నరసింహనాయుడు, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

హిందూపురం: కూరగాయలు మార్కెట్ హోల్‌సేల్ వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ హామీ ఇచ్చారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో మౌలిక వసతులు సరిగా లేవంటూ వ్యాపారులు శనివారం ఆందోళన చేపట్టారు. హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు మున్సిపల్ కార్యాలయం ఎదుట కూరగాయలు నేలపై పారబోసి బైఠాయించారు. వ్యాపారుల సంఘం నాయకులు షానవాజ్, చాందు మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ హోల్ సేల్ వ్యాపారులు, రిటైల్ వ్యాపారులు రూ.లక్షలు చెల్లించి కొత్త మార్కెట్ కాంప్లెక్స్‌లో గదులు అద్దెకు తీసుకుని ఏడాది అవుతున్నా ఎలాంటి సదుపాయలు కల్పించకపోవడం దారుణమన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, కమిషనర్ ప్రమోద్ కుమార్ వ్యాపారులను సముదాయించడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ మహమ్మద్‌ఇక్బాల్ ఫోన్ ద్వారా వ్యాపారులతో మాట్లాడారు. వెంటనే సమస్యను పరిష్కరింపజేస్తానని ఆయన హామీ ఇవ్వడంతో వ్యాపారులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో కాయగూరల వ్యాపారుల సంఘం నాయకులు షానవాజ్, అబ్దుల్ రహీం,చాంద్‌బాషా, మంజు, బాలాజీ, రిజ్వాన్, రఫిక్ పాల్గొన్నారు.

‘ఆర్‌ఆర్‌ఆర్’ సెంటర్ల ద్వారా వస్తువుల సేకరణ



ముక్కడిపేట ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్ ద్వారా వస్తువులను అందజేస్తున్న దృశ్యం

హిందూపురం: అవసరం లేని ఇతరులకు ఉపయోగపడే వస్తువులను సేకరించి అందించే ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లను ప్రారంభిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ముక్కిడిపేట, సీపీఐ కాలనీ, పాతరవీంద్ర నాథ్ స్కూల్‌వద్ద మూడుచోట్ల ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లు (రెడ్‌యూజ్ రీసైకిల్ రీయూజ్)లతో ఉపయోగపడే వస్తువులను ఇతరులకు అందజేస్తామన్నారు. మిషనల్ లైఫ్ కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ప్రజాపయోగ కార్యక్రమం చేపడుతుందోన్నారు. ముక్కిడిపేట వార్డు అడ్మిన్ సెక్రటరీ మథిన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారెన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంపై నమ్మకంతో ఉన్నాం



ఐక్యతను చాటుతున్న విద్యుత్ కార్మికులు

హిందూపురం టౌన్: విద్యుత్ సంస్థలో విద్యార్హత, అనుభవాన్ని పరిగణలోకి తీసుకుని రెగ్యూలరైజ్ చేస్తారని ప్రభుత్వంపై నమ్మకంతో ఉన్నామని ఏపీ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జి3045 రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ అన్నారు. శనివారం స్థానిక రాజధాని ఫంక్షన్ హాలులో ట్రాన్స్‌కో కమిటీ హిందూపురం డివిజన్ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు హనుమంతరాయుడు, గౌరవ సలహాదారుడు సాయినాథ్ అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ యాజమాన్యం కార్మికులందరినీ డిపార్ట్‌మెంట్‌లో విలీనం చేసుకోవాలని మేనేజ్‌మెంట్‌కు తెలియజేశామని, ఇదే విషయాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి దృష్టికి తీసుకెళ్లామన్నారు. త్వరలోనే మంచినిర్ణయం వస్తుందని ఆశిస్తున్నామరు. రాష్ట్ర కోఆర్డినేటర్ రవి నాయక్ మాట్లాడుతూ యాజమాన్యం కార్మికుల సమస్యల పట్ల తీవ్ర అలసత్వం వహిస్తోందని, త్వరలో సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో డివిజన్ కమిటీ నాయకులు రాజశేఖర్, పుల్లన్న, నాగశేఖర్, వెంకటేశ్వరప్రసాద్, రమణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, అంజనా ప్రసాద్, కార్మికులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మడకశిర(అగళి): అగళిలోని ఏపీ మోడల్ కాలేజీలో ఇంటర్‌లో ప్రవేశానికి విద్యార్థులు జూన్ 7లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ చక్రధారి ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో సీఈసీ, ఎంఈసీ, బైపీసీ ఇంగ్లిష్ మీడియం కోర్సుల్లో ఉన్నాయని పేర్కొన్నారు. మెరిట్, రిజర్వేషన్ రూల్స్ ప్రకారం విద్యార్థులకు సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు.

సిద్దరామయ్య సీఎం కావడంపై సంబరాలు

సోమందేపల్లి: కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్దరామయ్య ప్రమాణ స్వీకారం చేయడంపై స్థానిక కురుబ సంఘం నాయకులు, కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్టీర్ సర్కిల్ వద్ద వారు కేక్ కట్‌చేసి బాణ సంచాపేల్చి, సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీసెల్ కన్వీనర్ గంగాధర్, కురుబ సంఘం నాయకులు సాయి, శివ, శీన, మారుతి, నారాయణ, రామకృష్ణ, మల్లి పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న కాంగ్రెస్ అభిమానులు

పావగడ: స్థానిక విధాన సభ క్షేత్రం కాంగ్రెస్ ఎమ్మెల్యేగా హెచ్ వి వెంకటేశ్ భారీ మెజారిటీతో విజయ ఢంకా మోగించడంతో ఆ పార్టీ అభిమానులు శనివారం శనీశ్వరస్వామి ఆలయం వద్ద 101 టెంకాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. నాయకులు హనుమంతు, అనిల్ కుమార్,అశ్వర్థ్, మంజునాథ్, సునీల్, కులరెడ్డి, సంజీవ పాల్గొన్నారు.

నేడు ‘గడప గడపకూ మన ప్రభుత్వం’

మడకశిరరూరల్: జీవీపాళ్యం గ్రామ సచివాలయ పరిధిలోని బచ్చలయ్యపాళ్యంలో ఆదివారం ఉదయం 7 గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కవిత తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆమె కోరారు.

వేసవి బడి విద్యార్థులకు భోజనాలు

హిందూపురం: పట్టణంలోని మార్గదర్శి పాఠశాలలో మాళప్ప ఆధ్వర్యంలో కొనసాగుతున్న వేసవిబడి విద్యార్థులకు శనివారం దాతలు ఇందిరమ్మ, శ్రీరాములు దంపతులు భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో నిర్వాహకులు సాయికళ, గంగాధర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.